

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 304 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 01, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# పదవుల పిచ్చి పరాకాష్ట



అధికార పదవి అనేది వ్యామోహంలా తయారైంది

రాజకీయ పదవి అనేది రాజ్యాల కొంపలను ఆర్పుతుంది

పదవులను కాపాడుకోవడం కోసం ఎంతలా దిగజారుతున్నారు

విలువలు లేని వ్యక్తులు అధికారిక హోదాలలో కొనసాగుతున్నారు

మంచికి బదులు చెడు చేయడం అధికార దాహం

అధికారం కోసం రిజర్వేషన్లను మార్చేస్తున్నారు

కాల పరిమితులను రాజకీయ వ్యసనాలకు వాడుకుంటున్నారు

న్యాయస్థానాలను మోసం చేసి గెలుస్తున్నది అధికారులా.... సామాన్యులా

నిజాయితీని నిలబెట్టుకోవడానికి పదవులతో పనిలేదు

పదవి రాగానే 10 మందికి మోసం చేయాలనే దుర్బుద్ధి పెరిగిపోతుంది

కల్లిబొల్లి మాటలతో కాలం గడుపుతూ అధికారంలో మునిగితేలుతున్నారు

అధికారిక హోదాలో ఎన్ని అబద్ధాలు ఆడితే అంత గొప్పోళ్ళు : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధికారం దక్కించుకోవడం కోసం లెక్క తానన్ని మోసాలు చేయాల్సి వస్తుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ అధికార పదవులలో అర్హుల కన్నా అనర్హులే ఎక్కువ శాతం ఉన్నారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు.రాజకీయ పదవులను సాధించడం కోసం రాజ్యాంగం నెలకొల్పిన రిజర్వేషన్లను నిలువునా చీలుస్తూ అధికారం సంపాదించుకుంటున్నారని విమర్శించారు. రాజకీయ పదవులను కాపాడుకోవడం కోసం చివరకు రాష్ట్రాలను ఫణంగా పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. విశ్వసనీయతను కాపాడుకోలేని వ్యక్తులు అధికార పదవుల్లో కొనసాగడం వల్ల ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదం పొంచి ఉంటుందన్నారు.అధికారిక హోదాలో కొనసాగుతున్న వ్యక్తులు కింద వ్యక్తులతో తప్పులు చేయిస్తూ వాళ్ళు మాత్రం సమాజం దృష్టిలో మంచి వాళ్ళలా మెప్పులు పొందుతున్నారన్నారు.గ్రూప్ 1మెయిన్స్ ఫలితాల కన్నా ముందు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ, బీసీ రిజర్వేషన్ల అమలు ప్రక్రియలు కొనసాగా యన్నారు.అదే సమయంలో రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపిన రిజర్వేషన్లకు హక్కులు కల్పించాల్సి వస్తుందని మధ్యస్థంగా అన్ని ఉద్యోగాల ఫలితాలను విడుదల చేయడం అధికార దుర్వినియోగానికి పాల్పడడం లాంటిదని అలాంటిది పదవుల పిచ్చి పరాకాష్టకు చేరిందని అన్నారు.రాష్ట్ర పరిధిలో అధికార పదవులను కట్టబెట్టే ముందు అధికారుల వ్యక్తిగతాన్ని గాని అధికారుల సామర్థ్యాన్ని గాని అధికారుల అనుభవాన్ని గాని ఏమాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వాలకు అనుకూలమైన స్వభావం కలిగిన వ్యక్తులను అధికారిక హోదాలలో కొనసాగిస్తున్నారని విమర్శించారు. అధికార పదవులకు అర్హతలు లేకున్నా కొంతమంది అధికారులనైతే ఎందుకు ఎంపిక చేస్తున్నారో కూడా తెలియకుండా పోతుందన్నారు.ప్రతి ప్రభుత్వ వ్యవస్థ అధికారిక హోదాలన్నీ రాజకీయ పలుకుబడికి దాసోహం అయిపోతుండగా అధికారిక నిర్ణయాల పట్ల అధికార పోర్బలం కన్నా రాజకీయ పోద్బలం ఎక్కువైపోయి ధర్మం కాస్త అధర్మాన్ని పెంచి పోషిస్తుందన్నారు.అధికారమనే అండ ఉంటే ఎంతటి రాజ్యాంగబద్ధ నిర్ణయాన్నైనా తోసిపుచ్చవచ్చుననేది నేటి రాజకీయాలను పరిశీలిస్తుంటే తెలిసిపోతుందన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటు గట్టిగా పట్టుబడుతున్న మేధావులంతా అధికార హోదాలో కొనసాగుతూ రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలను ఎలా కొనసాగిస్తూ అమలు పరుస్తున్నారో అర్థవంతంగా లేకుండా పోతుందన్నారు.అధికార పదవుల కోసం కోటి అబద్ధాలు ఆడుతున్నారని తెలిపారు.పదవులు దొరికాయో లేదో పచ్చి మోసాలు చేయడం ప్రారంభిస్తున్నారని

- మిగతా 2లో..



## హైదరాబాదుకు రక్షణ వలయం నిర్మిద్దాం

సైబర్ నేరాలను అరికడదాం

శాంతి భద్రతల రక్షణకు పెద్ద పీట వేద్దాం

డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం

యువతకు సన్మార్గాలను అలవరుద్దాం

సమస్యల పరిష్కారానికి సర్వదా కృషి చేద్దాం

2



## విస్తృత సేవలకు వీడ్కోలు

అశేష సేవలకు అభినందనలు

పోలీసు శాఖలో మచ్చలేని మహారాజు మాజీ డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్

పోలీసు వృత్తి గర్వపడేలా తన బాధ్యతను నిర్వహించారు

గౌరవ వీడుకోలుకు హాజరై అభినందనలు తెలిపిన జై భీమ్ సంస్థ చైర్మన్

2



## పోలీస్ శాఖలో పేరున్న అధికారి స్టీఫెన్ రవీంద్ర

బాధ్యతను నెరవేర్చుటలో తిరుగులేని అధికారి

ప్రజలను రక్షించడంలో తనకు తనే సాటి

ఇటు ప్రజాసేవకు అటు ప్రజారక్షణకు ఎప్పుడు ముందుండే అధికారి

ప్రజారక్షణ కోసం సేవా సంస్కరణలు నిర్మించడంలో ప్రప్రదముడు

స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ సేవలు ద ఎంతో విలువైనవి

ప్రజాసేవలో అగ్రగామి డైనమిక్ లీడర్ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ తో ఆత్మీయ కలయిక



## కబ్జా "భూమిలో" కమ్మని నిర్మాణం

కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తూ నిర్మాణం చేస్తున్నారు

భూహక్కుదారులకు న్యాయం జరిగేదెన్నడు

మునిసిపల్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలి

కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు మౌనంగా ఉంటున్నారు

పోచమ్మ కుంటలో పొగరాజేస్తున్న భూకబ్జా నిర్వాహకం

సామాన్యుల భూమిలో రాజకీయ పవర్ ఆధిపత్యం.?

జిల్లా కలెక్టర్, ఆర్డిఓ ఉత్తర్వులను ధిక్కరిస్తున్నారు

న్యాయస్థానాల ఉత్తరువులకే రక్షణ లేకపోతే ఎలా..

వివరాలు 2లో



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పదవుల పిచ్చి పరాకాష్ట

మొదటి పేజీ తరువాయి

అన్నారు.అడ్డుదారిలో దొరుకుతున్న అధికార పదవులను కాపాడుకోవాలంటే లెక్కలేనంత మోసపు స్వభావం కలిగిన వ్యక్తులను ఆత్మీయ మిత్రులను చేసుకోవాల్సిందేనని అన్నారు.ఎక్కువ కాలం పదవులను శాషిస్తున్న వాళ్లంతా అవినీతి అక్రమాల బాటపడుతున్నారని విమర్శించారు.రాజకీయ పదవులైనా అధికార పదవులైన మంచి చేయాలనే స్వభావానికి ఎక్కువ శాతం దూరంగా ఉంటూ మంచి చేయదలుచుకునే వాళ్లను వెంటాడి వేధిస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఇలాగే ఉంటదని సంబోధిస్తున్న ప్రస్తుత ముఖ్యమంత్రి అధికారిక హోదాలో అంతా బాగుందని అనుకోవడం తన వ్యక్తిగత నిర్ణయం అని తెలిపారు.ఎంత పెద్ద రాజకీయ పదవిలో కొనసాగిన అట్టి పదవికి కొన్ని చట్టబద్ధతతో కూడిన నియమాలు ఉంటాయని వాటన్నిటిని పక్కన పెడుతూ నిర్ణయాల నియమాలతో సంబంధం లేకుండా అధికారిక హోదాను కొనసాగిస్తూ వినియోగించుకోవడం రాజ్యాంగ విరుద్ధమే కదా అంటూ విమర్శలు గుప్పించారు.మరో రాజకీయ నేత ప్రతిపక్షాలతో పాటు ప్రభుత్వం అంటే గిట్టని వాళ్లు పచ్చకామెర్లోల్లలకు లోకమంతా పచ్చగానే కనిపిస్తుందని ప్రభుత్వ నిర్ణయాలను సమర్థిస్తూ అధికారిక హోదాను అహంకారపు మాటలతో చెలరేగిపోతున్నారని తీవ్రంగా తప్పుపట్టారు.తెలంగాణ రాష్ట్రంలో నాయకులు అధికారిక హోదాలో వాళ్ల వాళ్ల చేస్తున్న పనులను సంబోధించుకుంటున్న మాటలు ప్రజలకు అధికమైన కష్టాలను తెచ్చి పెడుతున్నాయని తెలిపారు.ఏ అధికారిక హోదాకైనా రాజకీయ పదవులకు వయోపరిమితి లేకపోవడమే అధికార దుర్వినియోగం ఎక్కువగా సాగుతుందని గుర్తు చేశారు.అలాగే అధికార పదవులకు కాలపరిమితి అనేది చాలా ప్రధానమని కాలపరిమితులను మించి అధికారిక హోదాలో కొనసాగడం అర్హత లేని వ్యక్తులు అధికార పదవులను శాసించే విధంగా కనిపిస్తుందని తెలిపారు.అధికారాలను బట్టి అవసరాలను తీర్చుకుంటూ అణచివేతను కొనసాగించడం కోసం రాజకీయ పదవులలో బలవంతంగా నైనా కొనసాగాలనే ఆశలు పెరిగిపోతున్నాయని అన్నారు.ఒక్కొక్కరికి కనీసం మూడు పదవులకు తగ్గకుండా జాగ్రత్త పడుతున్నారు అంటే అధికార పదవులపైన ఆశలు ఎంత గొప్ప వ్యసనంగా మారిపోయాయో తెలుస్తుందని పేర్కొన్నారు.అధికార పదవులలో బలవంతంగా కొనసాగడం వినూత్నంగా మారిపోయిందని పేర్కొన్నారు.అధికార పదవులను అధికార పనిముట్లుగా వాడుకోవాల్సింది పోయి అధికార పదవులను ఎక్కువగా స్వప్రయోజనాల కోసం వాడుకుంటుండడం ప్రజలకు విరక్తిని కలిగించేలా ఉందన్నారు.ప్రజలు ప్రభుత్వాలకు పదవులను కట్టబెట్టింది ప్రజలకు న్యాయం చేయడానికి గానీ రాజకీయ నాయకుల ప్రయోజనాలను పెంపొందించుకోవడం కోసం ఏమాత్రం కాదన్నారు.కొంతమంది నాయకులు రాజకీయ యాత్రలో మాకు ఎలాంటి సొంత ప్రయోజనాలు లేవంటూ ప్రజలకు సంబంధించిన ప్రయోజనాలే మా ప్రయోజనాల భావిస్తున్నామని తెలుపుతూనే లోలోపల సొంత ప్రయోజనాలన్నీ అభివృద్ధి పరుస్తుండడమే కాకుండా ఆచరణలోనికి తీసుకొని వచ్చి వాటినే ప్రజాప్రయోజనాలుగా ప్రజలపై నెట్టివేసి బలవంతపు అధికార పదవుల హోదాను బలపరుచుకుంటున్నారని తెలిపారు.అన్ని పదవులలో మంచి సామర్థ్యాల కన్నా ముంచే సామర్థ్యం కలిగిన మోసపుదారులే ఎక్కువైపోతున్నారని బాధను వ్యక్తం చేశారు.అధికార పదవులు ఆదర్శవంతమైన సేవ కోసం పరితపించేవిగా ఉండాలని తెలుపుతూ అలాంటి స్వభావం కలిగిన అధికారులు ఎంతమంది ఉన్నత హోదాల్లో కొనసాగుతున్నారో పరీక్షించుకోడంటూ సవాల్ విసిరారు.అధికారిక పదవులలో కొనసాగుతూ పరువు ప్రతిష్టలను మంట కలపడం కన్నా స్వతహాగా అధికార పదవులను వదులుకొని తప్పుకుంటే సమాజానికి కొంచమైనా మేలు చేసిన వారు అవుతారని సూచించారు.ప్రభుత్వం అధికారులతోను ఉద్యోగులతోను పరువు తక్కువ మోసాలన్నీ చేయిస్తూనే మాకేం తెలియదు అన్నట్లుగా ఉంటుండడం నేటి రాజకీయ ప్రభుత్వ అధికార హోదాలలో భాగమైపోయినట్లుగా ఉందని విమర్శించారు.రాజకీయ ప్రతిష్టకు ప్రజా ప్రతినిధులు చేస్తున్న మేలు ఎలాంటిదో గమనించుకోండంటూ అంటూ గుర్తుచేశారు.పదవుల్లో కొనసాగడం కోసం పరువు తక్కువ పనులన్నీ చేస్తూ పరువు ప్రతిష్టలను సంపుకొని దర్జాగా కూర్చుండడం దేనికి మంచిదో అధికార పదవుల కోసం ఆశ కలిగిన వ్యక్తులు సమాధానం చెప్పండి అంటూ సవాల్ విసిరారు.పదవుల సంపాదన కోసం పిచ్చి ముదిరిపోయి పరాకాష్టకు చేరిపోవడంతో పాటు ప్రజా వ్యవస్థలనురాజకీయ వ్యవస్థలను ఎంతటి స్థాయికి మించైనా దిగజారుస్తూ చెక్కుచెదరని వ్యక్తుల చలామణి చేస్తుండడం వ్యక్తిగతంగా ఎంతటి మోసపు స్వభావాన్ని ప్రదర్శిస్తున్నారో గుర్తించండి అని తెలిపారు.అధికారిక హోదాలో చేస్తున్న తప్పిదాలను రాజకీయ హోదాలో చేస్తున్న మోసాలను మనకు మనమే సమర్థించుకుంటే ఎలా అంటూ సూటిగా అడిగారు.అధికార పదవి నైనా రాజకీయ పదవినైన సూటిగా సమర్థవంతంగా మనకు మనమే ప్రశ్నించుకునే అలవాటునైనా కలిగి ఉండాలి లేదంటే ప్రశ్నించే వ్యక్తుల స్వభావాన్ని బట్టి సవరించుకోవాలని సూచించారు.అధికార ప్రజాప్రతినిధులారా ప్రభుత్వ అధికారాలలో కొనసాగుతున్న అధికారులారా ప్రజాస్వామ్య విలువలు కలిగి ఉన్న వ్యక్తులు ప్రశ్నించేది మీ మంచి కోసమేనని ఆలోచించుకోండని తెలిపారు.

# కబ్జా "భూమిలో" కమ్మని నిర్మాణం

**కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తూ నిర్మాణం చేస్తున్నారు**

**భూహక్కుదారులకు న్యాయం జరిగేదెన్నడు**

**మునిసిపల్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలి**

**కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు మౌనంగా ఉంటున్నారు**

**పోచమ్మ కుంటలో పాగరాజేస్తున్న భూకబ్జా నిర్వాహకం**

**సామాన్యుల భూమిలో రాజకీయ పవర్ ఆధిపత్యం.?**

**జిల్లా కలెక్టర్, ఆర్డిఓ ఉత్తర్వులను ధిక్కరిస్తున్నారు**

**న్యాయస్థానాల ఉత్తరువులకే రక్షణ లేకపోతే ఎలా..**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:**

అక్రమ కబ్జాలను అరికట్టాల్సిన మున్సిపల్ అధికారులు కబ్జా భూములకు సహకరిస్తూ అక్రమ బిల్లింగ్ నిర్మాణ కట్టడాలకు సహకరిస్తుండడంతో భూ హక్కుదారులు బోరున విలపిస్తున్నారని అందులో భాగంగానే లష్కర్ సింగారం శివారులో గల సర్వే నెంబర్ 87/2లో శ్రీరామ కాలనీ పోచమ్మ కుంట సమీపంలో ప్రస్తుతం జరుగుతున్న బిల్లింగ్ నిర్మాణం వివాదాస్పదంగా మారిందని భూహక్కుదారులు ఆరోపిస్తున్నారు. బొమ్మతి వంశస్థులకు చెందిన స్థిరాస్తుల పట్టా భూములలో 2002లో బొమ్మతి లక్ష్మీనారాయణ తన సతీమణి బొమ్మతి కనుకలక్ష్మి బొమ్మతి వంశస్తులకు సంబంధించిన భూహక్కులలో వరంగల్ జిల్లాలో కొనసాగిన కోర్టు కేసు ఓ.ఎస్ నెంబర్ 23/1977వరంగల్ డిస్ట్రిక్ట్ అడిషనల్ కోర్టు ఆర్డర్ దివి 21/04/2/1980 ఆధారంగా అప్పటి జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రం ఆధారంగా సర్వేనెంబర్ 196,సర్వేనెంబర్ 11,సర్వేనెంబర్ 87/2లో గల భూములను క్షేత్రస్థాయిలో మౌఖిక విచారణ జరిపి బొమ్మది కుటుంబీకులకు చెందిన పూర్వీకులు అమ్ముకొనిన భూమిని మినహాయించి ఖాళీ స్థలాల్లో ఉన్నటువంటి భూములలో ఆర్డిఓ ప్రొసీడింగ్ నెంబర్ 3293/2002 దివి28 /12/2002 న బొమ్మతి కుటుంబ సభ్యులకు పార్టీషన్ విభాగాలుగా భూమిని పంచి ఉత్తర్వులను వెలువరించారని బాధితులు తెలియజేశారు.అందులో భూహక్కుదారులకు కేటాయించబడిన సర్వే నెంబర్ 87/2 లో గల భూమిలో ఆకుల సభిత భర్త ఆకుల శ్రీనివాస్ డాక్యుమెంట్ నెంబర్ 612/2016 దివి 20/01/2016 లో 285 గజాల భూమిని కొనుగోలు చేసుకుని భూమిపై పూర్తి హక్కులు కలిగి ఉన్నామని తెలియజేశారు.దానితోపాటు హైకోర్టు జడ్జిమెంట్ డబ్ల్యూ పి నెంబర్ 762 /2005,డబ్ల్యూ పి నెంబర్12616/2003,హైకోర్టు జడ్జిమెంట్ డబ్ల్యూపీ నెంబర్2946,5877,10328/2006 హైకోర్టు జడ్జిమెంట్ కు సంబంధించిన ఉత్తర్వులు భూ హక్కుదారులమైన మాకు అనుగుణంగా ఉన్నాయని తెలియజేస్తున్నారు.ఇదిలా ఉండగా ఓ.ఎస్ నెంబర్ 393/2016యందు ఐ.ఏ నెంబర్ 311/2016, దివి06/02/2017 అనే కేసులలో ఇరు వర్గాల మధ్య స్టేటస్కో ఆర్డర్స్ మంజూరు చేయబడి ఉన్నాయని తెలిపినారు.ఇదే కేసులో పోలీస్ ఏయిడ్ ఆర్డర్ ఐ.ఏ నెంబర్ 277/2018 కలిగియున్నట్లు తెలిపారు.ప్రస్తుతం అక్రమంగా బిల్లింగ్ నిర్మాణం చేపడుతున్న గుంటి శ్రీనివాస్, గుంటి స్వప్న భూ హక్కుదారులైన ఆకుల సబిత ఆకుల శ్రీనివాస్ ఇరు వర్గాల మధ్య హైకోర్టులో నడుస్తున్నటువంటి కేసులలో ఆప్పీల్ డిస్మిస్ కాపీ నెం 27/2017 దివి25/09/2020, సి. ఆర్.పి నెంబర్543/2021 డిస్మిస్ కాపీలు ఆధారాలు కూడా కలవని తెలియజేశారు.ఇట్టి విషయమై సదరు భూమిపైకి భూహక్కుదారులను రానివ్వకుండా అడ్డుపడుతూ ఆటంకాలు సృష్టిస్తున్నారని దివి 24/08/2025 నాడు హన్మకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా భూ హక్కుదారులకు అవతల పార్టీ యజమానులైన గుంటి శ్రీనివాస్ అతని సతీమణి గుంటీ స్వప్నల పైన ఎఫ్.ఐ.ఆర్ నెంబర్464/2025 దివి 03/09/2025 రోజున స్టేషన్ ఎస్హెచ్ఓ కేసు నమోదు చేసినాడు అని బాధితులు తెలుపుతున్నారు.ఇదిలా ఉండగా గుంటి శ్రీనివాస్ తండ్రి కొమరయ్య డాక్యుమెంట్ నెంబర్15750/2025 దివి 29/08/2025 ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ పేరు మీద మార్ట్ గేజ్ చేసుకొని అక్షరాల 28 లక్షల రూపాయలను తీసుకున్నారని బాధితులు తెలియజేస్తున్నారు.సదరు కోర్టు కేసులో ఉండబడిన భూమికి విచారణ లేకుండా లోను మంజూరు చేసిన బ్యాంకు మేనేజర్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ అయినప్పటికీ నిర్మాణం కట్టబడుతున్న అట్టి ప్రాంతానికి చెందిన బిల్లింగ్ ఇన్స్పెక్టర్ కబ్జాకు సహకరిస్తుండమే కాకుండా మున్సిపల్ శాఖ అధికారులను అవమాన పరుస్తున్నారని అతనిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.ఇదంతా ఒకేత్తైతే 2002లో పైన తెలుపబడిన ఆర్డీవో ప్రొసీడింగ్ ఆధారంగా సర్వేనెంబర్ 196 సర్వే నెంబర్ 11 లో గల భూములలో హక్కులు కలిగిన బహుమతి లక్ష్మీనారాయణ,బొమ్మతి కనక లక్ష్మి వారసులుబొమ్మకి గౌరీ శంకర్ ఆలియాస్ రవిశంకర్ బహుమతి రాజు అనే వ్యక్తులు ఆర్డీవో ప్రొసీడింగ్స్ వ్యతిరేకంగా 87లో దస్తావేజు నెంబర్ 4678/2005 తేది10/05/2005 న భూములను కొనుగోలు చేసుకున్నారని సదరు భూములను అమ్మిన వాళ్లకు ఆర్డిఓ ప్రొసీడింగ్స్ ఆధారంగా 87/2లో ఏ విధమైనటువంటి భూ హక్కులు లేవని అయినప్పటికిని 2005లో అదే సర్వే నెంబర్లో భూమిని అమ్మి భూ సమస్యకు తెరలేపారని తెలియజేస్తున్నారు.తదుపరి జిల్లా న్యాయస్థానం హైకోర్టు న్యాయస్థానాలు విచారించి విడుదల చేసిన కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా, పోలీస్ స్టేషన్లో నమోదు చేయబడిన కేసుకు విరుద్ధంగా,ఆర్డిఓ ప్రొసీడింగ్లో పొందుపరిచిన హక్కులు లేని సర్వే నెంబర్లను భూమిని కొనుగోలు చేసి,గుంటి శ్రీనివాస్ 28 లక్షల లోను తీసుకొని,భూ బాధితుల హక్కుల గల ఆధీనంలో గల భూమిలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు.సదరు భూహక్కుదారులు అక్రమంగా కట్టబడుతున్న స్థలం వద్దకు వెళితే గొడవలు సృష్టిస్తున్నారని అందువల్ల మున్సిపల్, పోలీస్ అధికారులకు,ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని సదరు అక్రమ నిర్మాణాన్ని పెంచిపోజిస్తూ సహకరిస్తున్నారు తప్ప నిజ హక్కుదారులమైన భూహక్కుదారులమైన మాకు ఏ విధమైనటువంటి సహకారం అందించడం లేదన్నారు.మున్సిపల్ పోలీస్ అధికారులు తక్షణ చర్యల్లో భాగంగా కోర్టు స్టేటస్కో ఆర్డర్ను ధిక్కరించకుండా కోర్టు పోలీస్ ఎయిట్ ఆర్డర్ ను గౌరవించే విధంగా తక్షణమే గుంటి శ్రీనివాస్ గుంటి స్వప్నాలు నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని నిలుపుదల చేసి ఇరువర్గాల దస్తావేజులు వాటి హక్కులు లింకు డాక్యుమెంట్స్ తో పాటు రెవెన్యూ అధికారులు మంజూరు చేసిన ఆర్డర్ను పునః పరిశీలించి నిజమైన భూహక్కుదారులు ఎవరో తేల్చి సహకరించాలని కోరుతున్నారు.తక్షణమే కాలనీవాసులు చొరవ తీసుకొని ఇరు వర్గాల మధ్య కొనసాగుతున్న భూ సమస్య పెద్దది కాకుండా ఇరువర్గాలను సంధిపరిచే విధంగా చొరవ చూపి నిజమైన దస్తావేజులు ఆధారాలను పరిగణలోకి తీసుకొని తగిన న్యాయం చేయాలని ఆకుల సభిత,ఆకుల శ్రీనివాస్ లు మనోవేదనతో కోరుతున్నారు. ఇట్టి నిర్మాణ విషయమై జరుగుతున్న భూ సమస్య పట్ల జై భీమ్ హన్మకొండ ప్రతినిధి డాక్యుమెంట్ హక్కుదారుడైన గుంటి శ్రీనివాస్ సతీమణి గుంటి స్వప్నను వివరణ కోరగా తను స్పందిస్తూ ప్రస్తుతం నిర్మాణం చేపట్టుకుంటున్న భూమిని 2005లోనే కొనుగోలు చేసుకున్నామని కావాలంటే దానికి సంబంధించిన పత్రాలను ఇవ్వగలమని తెలియజేశారు.ఎవ్వరి భూమిని కబ్జాలు చేయడం లేదని తెలిపారు.

**ఎవరి భూమి ఎవరు కబ్జా చేస్తున్నారు త్వరలో.....**



## హైదరాబాదుకు రక్షణ వలయం నిర్మిద్దాం

**సైబర్ నేరాలను అరికడదాం**

**శాంతి భద్రతల రక్షణకు పెద్ద బిడ్డ వేద్దాం**

**డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం**

**యువతకు సన్మార్గాలను అలవారుద్దాం**

**సమస్యల పరిష్కారానికి సర్వదా కృషి చేద్దాం**

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనర్ ఐపీఎస్‌కి జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ పరిధిలో శివ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనర్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా జై భీమ్ సంస్థ అధినేత మాట్లాడుతూ నగర భద్రత,శాంతి పరిరక్షణలో హైదరాబాద్ సిపి సజ్జనర్ ఐపీఎస్ అనుభవం,కర్తవ్య నిష్ఠ, ప్రజా హితభావం అమూల్యమనీ తెలిపారు. సుదీర్ఘ సేవా ప్రస్థానంలో సమాజానికి చేసిన కృషి విశేషమని అభినందించారు. హైదరాబాద్ నగరాన్ని సురక్షితంగా,శాంతియుతంగా ఉంచేందుకు ఆయన నాయకత్వం మరింత ప్రేరణ కలిగించనుందని పొగిడారు.సిటీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న సజ్జనర్ ఐపీఎస్ కు భవిష్యత్ కార్యాచరణలో అన్ని విధాలా విజయాలు కలగాలని కోరుకుంటున్నామన్నారు.ప్రధానంగా హైదరాబాద్ సిటీలో పెరిగిపోతున్న సైబర్ నేరాలు శాంతి భద్రతల అలజడులు డ్రగ్స్ మాఫియా ఆగడాలు రేవు పార్టీల కలకలాలు వీటన్నిటిని సమూలంగా,క్రీడ బెట్టింగ్ వివాదాలను నిర్మూలించే దిశగా హైదరాబాద్ కమిషనర్ సజ్జనర్ ఐపీఎస్ పూర్తిస్థాయిలో తన పరిజ్ఞానాన్ని తన అనుభవాన్ని తన ఆలోచన విధానాన్ని వినియోగించగలరని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ హైదరాబాద్ ప్రాంతానికి సజ్జనార్ ఐపీఎస్ రూపంలో పూర్తి రక్షణ సంభవించబోతుందని గర్వంగా తెలిపారు.

## విస్తృత సేవలకు వీడ్కోలు

**అశేష సేవలకు అభినందనలు**

**పోలీసు శాఖలో మచ్చలేని మహారాజు మాజీ డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్**

**పోలీసు వృత్తి గర్వపడేలా తన బాధ్యతను నిర్వహించారు**

**గౌరవ వీడుకోలుకు హాజరై అభినందనలు తెలిపిన జై భీమ్ సంస్థ చైర్మన్**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

ఆయనొక విశిష్టత కలిగిన ఉన్నతమైన పోలీస్ అధికారి 36 సంవత్సరాల కాలం పాటు పోలీసు వృత్తికి అనర్ఘలమైన,విశిష్టమైన సేవలు అందించి మంగళవారం తన అధికార ఉద్యోగ పదవీ విరమణ పొందుకున్న మాజీ డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఎనలేని సేవలను రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలని డాక్టర్ బరిగెల శివ కొనియాడారు.ఉద్యోగ జీవిత సాఫల్య పురస్కారం లాంటి అవార్డులను డాక్టర్ జితేందర్ ఐపీఎస్ కు ఎన్ని ఇచ్చినా తక్కువేనన్నారు.36 సంవత్సరాలు పోలీస్ అధికార జీవిత చరిత్రలో మచ్చలేని ఉన్నతాధికారిగా పదవి విరమణ పొందిన అధికారులలో జితేందర్ ఐపీఎస్ ఒకరని అలాంటి ఐపీఎస్ అధికారి పదవి విరమణకు హాజరై కండ్లరా వీక్షించి అనుభూతిని పొందడం గొప్ప బావదారుడ్యాన్ని కలిగించిందని తెలిపారు.విశిష్టతకు మారుపేరుగా నిలిచిన జితేందర్ ఐపీఎస్ సేవల పట్ల రాష్ట్ర ప్రజలతో పాటు ప్రభుత్వంతో పాటు అన్ని వర్గాలు సంతృప్తిగా ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.తదుపరి జీవితాన్ని తన కుటుంబానికి కేటాయిస్తూ తనకు అవకాశం చిక్కినప్పుడల్లా ప్రజాసేవను మెరుగుపరిచే విధంగా తన పరిజ్ఞానాన్ని తన అంకితభావాన్ని తన సేవలను ఉపయోగించాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు. డీజీపీ సర్ పిలుపు మేరకు మళ్లీ వచ్చి కలవడం జరిగింది.

## పోలీస్ శాఖలో పేరున్న అధికారి స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్

**బాధ్యతను నెరవేర్చుటలో తిరుగులేని అధికారి**

**ప్రజలను రక్షించడంలో తనకు తనే సాటి**

**ఇటు ప్రజాసేవకు అటు ప్రజారక్షణకు ఎప్పుడు ముందుండే అధికారి**

**ప్రజారక్షణ కోసం సేవా సంస్కరణలు నిర్మించడంలో ప్రప్రదముడు**

**స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ సేవలు ఎంతో విలువైనవి**

**ప్రజాసేవలో అగ్రగామి డైనమిక్ లీడర్ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ తో ఆత్మీయ కలయిక**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండే, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచిన డైనమిక్ పోలీస్ ఆఫీసర్ ,సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ ను ఆత్మీయంగా కలిసే అదృష్టం లభించినందుకు ఎంతో గర్వంగా ఉందని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తన మనోభావాల వ్యక్తులను పంచుకున్నారు.ఈ కలయిక కేవలం శుభసందర్భమే కాకుండా సేవాస్ఫూర్తి,నిజాయితీ, పట్టుదలతో ప్రజల కోసం కృషి చేయాలనే మహత్తర ప్రేరణను అందించింది.ప్రజల మనసులు గెలుచుకున్న ఆయన ఆచరణ యువతకు అలానే బడుగు బలహీన వర్గాలకు దిశానిర్దేశం చేస్తూ,"సేవే మాకెంతో గొప్ప సంపద" అనే విలువను మరోసారి గుర్తు చేసింది.అద్భుతమైన రీతిలో ప్రజలకు సేవలు అందించగల ఉన్నతమైన పోలీస్ అధికారులు స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ మొదటి స్థానంలో నిలిచే అధికారిగా ఉండిపోగలరు.ఆశయం గొప్పదైతే సాధించని సాహసాలు ఏవి ఉండవని నిరూపించగల పోలీస్ అధికారులలో స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ లాంటి అధికారి గొప్పతనం సాహసం వృత్తిపరమైన నిబద్ధత ప్రజారక్షణ కోసం కనపరిచే ధైర్య సాహసాలు ప్రజలందరికీ ఎప్పుడు ప్రత్యేకమైనవని అలాంటి ఉన్నతాధికారుని ఇంత దగ్గరగా చూస్తూ అనుభూతిని పొందుతుండడం తన జీవితంలో మరువలేని ఘట్టంగా భావిస్తానని డాక్టర్ బరిగెల శివ గర్వంగా తెలిపారు.

## దుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):** దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఢిల్లీలోని సీఆర్ పార్క్ వద్దనున్న కాలి బరి ఆలయ దుర్గా పూజా మండపాన్ని సందర్శించారు. అష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అనంతరం మరో మండపాన్ని కూడా ఆయన దర్శించారు. ప్రధాని వెంట ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా పాల్గొన్నారు.ఢిల్లీలోని మినీ బెంగాల్‌గా చిత్త రంజన్ పార్క్ ప్రసిద్ధి చెందింది. బెంగాలీ సంప్రదాయ రీతిలో ఇక్కడ ఏటా ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు జరుగుతుంటాయి. భారీ మండపాలు, ఫుడ్ స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు.

# మరో బాంబు పేల్చిన డొనాల్డ్ ట్రంప్..

**విదేశీ సినిమాలపై 100% సుంకాలు**




**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ మరోసారి యావత్ ప్రపంచాన్ని షాక్ గురిచేసే నిర్ణయం తీసుకున్నాడు. ఇకపై అమెరికా వెలుపల నిర్మించే చిత్రాలపై 100 శాతం సుంకం విధిస్తామని తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.' అమెరికా బయట నిర్మించి అమెరికాలో విడుదల చేయాలనుకునే అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధించబోతున్నాం. ఇతర దేశాలు మా సినిమా వ్యాపారాన్ని దొంగిలించాయి. చిన్న పిల్లాడి చేతిలోంచి మిఠాయిని దొంగిలించినట్లు మా వద్ద నుంచి సినిమా వ్యాపారాన్ని లాక్కున్నాయి. అని రాసుకొచ్చారు. కాలిఫోర్నియాకు ఉన్న బలహీన, అసమర్థత గవర్నర్ వల్ల ఈ పరిస్థితి వచ్చిందని ట్రంప్ ఆరోపించాడు. అందువల్ల, ఈ దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించడానికి, నేను యునైటెడ్ స్టేట్స్ వెలుపల నిర్మించబడే అన్ని సినిమాలపై 100% సుంకం విధిస్తున్నాను అని.. ఈ చర్యతో అమెరికా సినిమా పరిశ్రమను నేను అగ్రస్థానంలో నిలుపుతానని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఒకప్పుడు అమెరికన్ సినిమాలకు మారుపేరుగా ఉన్న హాలీవుడ్ ఇప్పుడు ఇబ్బందుల్లో పడిందని, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రేక్షకులను సినిమా థియేటర్లకు వెళ్లడానికి ఇష్టపడటం తగ్గించాయని తెలిపారు. బాక్సాఫీస్ అమ్మకాలలో గణనీయమైన తగ్గుదల కనిపించింది చెప్పుకొచ్చాడు. అయితే ఈ కొత్త సుంకాలు ఎప్పటి నుంచి? అమల్లోకి వస్తాయి. వాటని ఎలా విధిస్తారు? అనేది దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ సినిమాలపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉందని సినీరంగ నిపుణులు భావిస్తున్నారు. ఎందుకంటే అమెరికాలో తెలుగు సినిమాలకు పెద్ద మార్కెట్ ఉంది. ఇప్పుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో అమెరికాలో తెలుగు సినిమాల విడుదలపై ప్రభావం చూపుతుంది.

# సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లను ముఖ్యమంత్రి ఎ. రేవంత్



**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ అంబర్‌పేట్ వద్ద నిర్మించిన సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు. వీటికి తోడు మురుగునీటి శుద్ధి కోసం రూ. 3849.10 కోట్లతో కొత్తగా నిర్మించనున్న 39 ఎస్టీపీలకు ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు.రూ. 539.23 కోట్లతో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన ఆరు. ఎస్ టీ పి ప్లాంట్లను ప్రారంభించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి గారు అంబర్‌పేట ఎస్టీపీని పరిశీలించారు.

**ముఖ్యమంత్రి ప్రారంభించిన ఎస్టీపీల వివరాలు:**

1. అంబర్‌పేట, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో (రూ. 319.43 కోట్లు) 212.50 ఎం ల్ డి సామర్థ్యం కలిగిన అంబర్‌పేట్ ఎస్టీపీ.
2. రాజేంద్రనగర్ పరిధిలో (?రూ. 109.24 కోట్లు) నిర్మించిన 64 ఎం ల్ డి సామర్థ్యం గల అత్తాపూర్ ఎస్టీపీ.
3. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో (?రూ. 44.46 కోట్లు) నిర్మించిన 25 ఎం ల్ డి సామర్థ్యం గల ముల్లకతువా ఎస్టీపీ.
4. కుత్బుల్లాపూర్ పరిధిలో (?రూ. 34.13 కోట్లు) నిర్మించిన 14 ఎం ల్ డి సామర్థ్యం గల శివాలయ నగర్ ఎస్టీపీ.
5. కుత్బుల్లాపూర్ పరిధిలో (?రూ. 13 కోట్లు) నిర్మించిన 10 ఎం ల్ డి సామర్థ్యం గల వెన్నలగడ్డ ఎస్టీపీ.
6. ?శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో (రూ.18.97 కోట్లు) నిర్మించిన 07 ఎం ల్ డి సామర్థ్యం గల పాలపిట్ట ఎస్టీపీ. వీటికి తోడుగా మురుగునీటి శుద్ధి కోసం రూ. 3849.10 కోట్లతో కొత్తగా నిర్మించనున్న 39 ఎస్ టీ పి. లకు ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు.

1. రూ. 1878.55 కోట్లతో ప్యాకేజీ-1 లో 16 ఎస్టీపీలు.
2. ?రూ. 1906.44 కోట్లతో ప్యాకేజీ-2 లో 22 ఎస్టీపీలు.
3. ?రూ. 64.11 కోట్లతో. పి పి పి మోడల్‌లో ఒక ఎస్టీపీ.

# కే.యూలో అక్టోబర్ రెండవ తేదీన గాంధీ జయంతి

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, గాంధీ జయంతిని అక్టోబర్ 2 వ తేదీ (గురువారం) ఉదయం 11:00 గంటలకు విశ్వవిద్యాలయ పరిపాలనా భవన ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకావాలని కోరుతూ, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక సర్కులర్ విడుదల చేశారు.

# రైల్వే టికెట్ల నుంచి యూపీఐ వరకు..

**అక్టోబర్ 1 నుంచి మారనున్న కీలక మార్పులు!**

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

నెల ప్రారంభంలో మీ ఆర్థికానికి సంబంధించిన కొన్ని నియమాలు మారుతాయి. ఇది సాధారణంగా ప్రతి నెల మొదటి తేదీన జరుగుతుంది. ఈ సంవత్సరం సెప్టెంబర్ ముగియబోతోంది. అక్టోబర్ 1న, రైల్వే టిక్కెట్లు, పెన్షన్ల నుండి యూ పి ఐ, గ్యాస్ సిలిండర్ల వరకు ప్రతిదానికీ సంబంధించిన నియమాలు మారుతాయి. అక్టోబర్ 1 నుండి మారే ఐదు విషయాల గురించి మీకు తెలుసుకుందాం. ప్రతి నెలా మొదటి తేదీ ఆర్థిక ఆరోగ్యానికి చాలా కీలకం. ఎందుకంటే ఈ రోజున సాధారణ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కొన్ని నియమాలు మారుతాయి. ఈసారి కొన్ని నియమాలు మారడం ఖాయం. మరికొన్ని మెరుగుపడతాయని భావిస్తున్నారు

**ఎల్‌పిజి సిలిండర్ ధరలు:**

అక్టోబర్ నెల పండుగ నెల. ఎల్‌పిజి సిలిండర్లపై ధర తగ్గింపు కోసం ప్రజలు ఆశిస్తున్నారు. గత నెలల్లో కంపెనీలు 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ల ధరను తగ్గించాయి. ఈసారి 14 కిలోల సిలిండర్ల ధరను తగ్గించారు.

**టిక్కెట్ నియమాలు:**

టికెట్ మోసాలను నివారించడానికి రైల్వేలు తన టికెట్ బుకింగ్ నిబంధనలను సవరించాయి. ఇది అక్టోబర్ 1, 2025 నుండి అమల్లోకి వస్తుంది. దీని ప్రకారం, ఐ ర్ సి టీ సి.కి ఆధార్ కార్డులు లింక్ చేయబడిన వారు మాత్రమే టికెట్ కౌంటర్ తెరిచిన 15 నిమిషాలలోపు టిక్కెట్లను బుక్ చేసుకోగలరు. ప్రస్తుతం ఈ నియమం తత్కాల్ టికెట్ బుకింగ్‌లకు మాత్రమే వర్తిస్తుంది.

**UPIకి సంబంధించిన మార్పులు:**

అక్టోబర్ 1 నుండి యూ పి ఐ లేదా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ కోసం కొన్ని ప్రధాన నియమాలు మారుతాయి. న్ పి సి ఐ ఏర్పాటు చేసిన కొత్త నియమాలు ఫోనెప్, గూగుల్ పె, పెటమ్ వంటి యాప్‌లను ప్రభావితం చేస్తాయి. అత్యంత ముఖ్యమైన మార్పు %ూ2ూ% లావాదేవీ ఫీచర్‌ను తొలగించడం. ఈ దశ వినియోగదారు భద్రతను మెరుగుపరచడానికి, ఆన్‌లైన్ మోసాలను నిరోధించడానికి రూపొందించారు. దీని అర్థం అక్టోబర్ 1, 2025 నుండి మీరు ఇకపై యూ పి ఐ యాప్‌లలో ఒకరికొకరు నేరుగా డబ్బు పంపుకునే ఎంపికను ఉపయోగించలేరు.

**పెన్షన్ సంబంధిత మార్పులు:**

జాతీయ పెన్షన్ వ్యవస్థ (న్ పి స్) కూడా అక్టోబర్ 1, 2025 నుండి పెద్ద మార్పులకు లోనవుతుంది. ప్రభుత్వేతర చందాదారులు ఇప్పుడు వారి మొత్తం పెన్షన్ మొత్తాన్ని (100%) ఈక్విటీ సంబంధిత పథకాలలో పెట్టుబడి పెట్టగలరు. గతంలో ఈ పరిమితి 75% మాత్రమే. ఇంకా ప్రైవేట్ రంగ ఉద్యోగులు ఇప్పుడు ప్రాన్ (పెర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నెంబర్) తెరవడానికి రుసుము చెల్లించాలి.




# ఉద్యోగ విరమణ జీవనంలో ఒక సహజ అంశం" కే.యూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల లో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డ్ ఎం. సదానందం ఉద్యోగ విరమణ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,సమయపాలన, క్రమశిక్షణ వలననే వ్యక్తికి మంచి గుర్తింపు లభిస్తుంది అని తెలిపారు. "విశ్వవిద్యాలయంలో విద్యార్థులే ప్రధానం. వారికి అందించవలసిన సేవల్లో ఎలాంటి లోటు ఉండకూడదు, అని స్పష్టం చేశారు."ఉద్యోగంలో చేరిన రోజే ఉద్యోగ విరమణ తేది నిర్ణయించబడుతుంది. ఉద్యోగ జీవితం పూర్తయ్యే వరకూ సేవాభావంతో పని చేయాలి," అని సూచించారు, వారికీ రావలసిన ప్రయోజనాలు నిబంధనల ప్రకారం ఇస్తాం అన్నారు. ప్రస్తుత ఉద్యోగులు సదానందం సేవాభావం నుండి స్ఫూర్తి పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జే. కృష్ణవేణి, డీన్ ఆచార్య గాదె సమ్మయ్య, ఇతర అధ్యాపకులు, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల ఈ కార్యక్రమానికి సంయోజకత్వం వహించారు.

# వరంగల్‌లో నంది అవార్డుల ఘనంగా ప్రదానోత్సవం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భువన సుస్వర మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ప్రతిష్టాత్మక నంది అవార్డుల ప్రధానోత్సవం వైభవంగా జరిగింది. అకాడమీ చైర్‌పర్సన్ భువన పర్యవేక్షణలో ఈ వేడుక నిర్వహించారు. వివిధ కళారంగాలలో ప్రతిభ కనబరిచిన కళాకారులకు నంది అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గాయకులు చోటు పాడిన పాటలకు యూఎస్‌ఎ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో గుర్తింపు లభించిందని నిర్వాహకులు ప్రకటించారు. ఇప్పటివరకు చోటు ఆరు రికార్డులు సాధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగీత విద్వాంసులు తిరుపతయ్య, మ్యూజిక్ డైరెక్టర్ సితాల రాఘవేందర్, మధుర గాయకులు చిలువేరు శ్రీకాంత్, మ్యూజిక్ డైరెక్టర్ ప్రనిల్, కళాపోషకులు మహేశ్వరం ఉపేందర్, ఘంటసాల గాయకులు గజవెల్లి రామ్ నరసింహ స్వామి, రోజా క్రియేషన్స్ ఆలేటి శ్యామ్, ప్రఖ్యాత నటులు బిటవరం శ్రీధర స్వామి, పోకల శ్రీనివాస్, జ్యోతి, తులసి తదితరులు హాజరయ్యారు. ఈ అతిథులందరూ వేదికపై కళాకారులకు నంది బహుమతులు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు, సుస్వరమైన గానాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకొన్న ఎమ్మెల్యే నాగరాజు

**వెంకటేశ్వర స్వామి కాలనీలో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర స్వామి కాలనీలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహాన్ని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ శరన్నవరాత్రులు మన సాంప్రదాయ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విశిష్టతలకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. దుర్గామాత శక్తి రూపిణి అని, చెడుపై మంచి సాధించే శక్తి అని, ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించే మహాశక్తి అని పేర్కొన్నారు. ఉత్సవాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయని, అందరూ ఆనందంగా, భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. అదే సందర్భంలో కాలనీవాసుల అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.4.99 లక్షల నిధులు మంజూరు చేయించి, నేడు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అలాగే కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కేఆర్ కృష్ణమూర్తి, మర్రి ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత, కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి విశేష పూజలు

**వరంగల్ జై భీమ్ న్యూస్**





శ్రీ భద్రకాళి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అతి వైభవంగా కొనసాగుతున్నాయి. తొమ్మిదో రోజైన మంగళవారం మహా దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని అర్చకులు దుర్గాదేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం అనంతరం విశేషాభిషేకాలు, జపహోమాలు జరిపారు. భద్రకాళి జన్మోత్సవం కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. దేవీ భాగవతంలో చెప్పినట్టు కోటి యోగినీ గణములతో అమ్మవారి అవతరణ ఈ మహాష్టమి రోజునే జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు శేషు వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు అమ్మవారికి చద్దులు చేసి బతుకమ్మను ఆడటం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. మంగళవారం ఉదయం విమానక సేవ, సాయంత్రం సర్వభూపాల వాహనసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సేవలను దర్శించడం వలన సత్సంతానం, విద్య, సర్వతోముఖ విజయాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయని అర్చకులు వివరించారు. మంగళవారం అమ్మవారి అలంకరణకు గండ్ర భూపాల్ రెడ్డి-రూపా దంపతులు, గండ్ర అభిలాష్ రెడ్డి దంపతులు, గండ్ర సాయి కృష్ణారెడ్డి దంపతులు, ఇరుకుళ్ల సంజయ్ కుమార్ - జయశ్రీ దంపతులు, డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్ - లలితాదేవి దంపతులు, కాపర్తి వీరవెంకటయ్య-వేణి దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఉభయదాతలకు ఈఓ రామల సునీత శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ వరంగల్ జోన్ ఉప కమిషనర్ కె.ఎన్.సంధ్యారాణి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నవరాత్రుల ఏర్పాట్లను పరిశీలించారు. సాయంకాలం ఆలయ ప్రాంగణంలో వేలాది మహిళలు బతుకమ్మ ఆడుతూ ఆలయాన్ని మార్మోగించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి





### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జై భీమ్ న్యూస్ (వరంగల్)

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా, నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థ ల ఎన్నికల నిర్వహణ పై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన లతో కలసి ఆర్డీఓ లు, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు,మద్యం,పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని అన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణిత ఫార్మాట్ లో సమర్పిచాలని తెలిపారు. జిల్లాలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్లైన్, కంప్లైంట్స్ రెడ్రెస్సల్, తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలి. శాంతియుత, స్వేచ్ఛాత్మక , పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఎన్నికల ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కు సి.జి.హెచ్.ఎస్ వెల్నెస్ సెంటర్ సాధించిన వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య





జై భీమ్ న్యూస్ (వరంగల్)

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల దశాబ్దాల ఆశయాన్ని నెరవేర్చిన వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ మంజూరుకు కృషి చేసి సాధించిన ఎం.పీ డా. కడియం కావ్య. వెల్నెస్ సెంటర్ఏర్పాటు కోసం అనువైన భవనాన్ని వెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్, జి.డబ్ల్యూ.ఎం.సి కమిషనర్ లను కోరిన ఎం.పి. వరంగల్ కు వెల్నెస్ సెంటర్ మంజూరు కోసం గతంలో కేంద్ర మంత్రులను కలిసి పలుమార్లు విజ్ఞప్తి చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య. ఇతర రాష్ట్రాల ఎంపీలతో కలిసి వినతి పత్రం అందజేసి, సంతకాలను సేకరించి కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేసిన ఎంపీ డా.కడియం కావ్య. వరంగల్ లోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు అహర్నిశలు కృషి చేసి వరంగల్లో సి.జి.హెచ్.ఎస్ వెల్నెస్ సెంటర్ మంజూరు తీసుకొచ్చారు. వరంగల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వెల్నెస్ సెంటర్ సాధనలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య చేసిన కృషి ఫలించింది. ఎన్నో ఏండ్లుగా ఈ డిమాండ్ ఉన్నప్పటికీ గత పాలకులు ఎవరు పట్టించుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యుల కష్టాలను గుర్తించిన ఎంపీ డా. కడియం కావ్య గారు వరంగల్ నుండి డిల్లీ వరకు అనేక సార్లు ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలతో సమన్వయం జరిపి సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ను వరంగల్కు తీసుకురావడంలో ఎంపీ కృషి ఫలితమిచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఇప్పటివరకు హైదరాబాద్లోని సి.జి.హెచ్.ఎస్ సెంటర్లకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేది. దీని వల్ల వృద్ధులైన పెన్షనర్లకు తీవ్ర ఇబ్బందులు కలిగేవి. ఇప్పుడు వరంగల్లోనే సి. జి.హెచ్.ఎస్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు కావడం వల్ల వేలాది కుటుంబాలకు ఉన్నత స్థాయి వైద్యసేవలు, సులభమైన మెడికల్ రీయింబర్స్మెంట్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరానికి ఇది అత్యంత అవసరం. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది సౌలభ్యం కోసం వరంగల్లో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు కావడం చాలా సంతోషకరం అన్నారు. ఇకపై వైద్య సేవల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం ఉండదు అని తెలిపారు. వెల్నెస్ సెంటర్ఏర్పాటు కోసం అనువైన భవనాన్ని వెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్, జి.డబ్ల్యూ.ఎం.సి కమిషనర్ లకు ఎంపీ సూచించారు. వరంగల్ కు వెల్నెస్ సెంటర్ మంజూరు కోసం గతంలో కేంద్ర మంత్రులను కలిసి పలుమార్లు కలవడంతోపాటు, వివిధ రాష్ట్రాల్లో వెల్ నెస్ సెంటర్ల ఏర్పాటు విషయంలో ఆయా రాష్ట్రల ఎంపీలను సమన్వయం చేసి వినతిపత్రం ముందుకు తీసుకు పోవడానికి ఎంపీ కృషి చేసారు. ఈ కృషి ఫలితంగానే వెల్ నెస్ సెంటర్ కు సిబ్బంది కేటాయింపు అలాగే వెల్ నెస్ సెంటర్లలను ఎక్కడ ఏర్పాటు చేయాలో ప్రతిపాదన లను ముందుకు తీసుకు వెళ్లడానికి అవకాశం లభించింది. అదే సమయంలో వరంగల్ అభివృద్ధి కోసం మరిన్ని కేంద్ర సంస్థలు, సదుపాయాలను తీసుకురావడానికి కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య హామీ ఇచ్చారు. ఈ మేరకు వరంగల్ కు సి.జి.హెచ్. ఎస్ వెల్నెస్ సెంటర్ మంజూరు కోసం అహర్నిశలు కృషి చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువ క్రికెటర్ తిలక్ వర్మకు సీఎం రేవంత్ రెడ్డి అభినందన

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :

ఆసియా కప్ -2025 లో భారత జట్టును విజేతగా నిలపడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యువ క్రికెటర్ తిలక్ వర్మను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్ చేరుకున్న తిలక్ వర్మ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను, కోచ్ సలాం బయాష్ను ముఖ్యమంత్రి సత్కరించారు. తిలక్ వర్మ తన క్రికెట్ బ్యాట్ను ముఖ్యమంత్రి కి బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి , తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి తో పాటు ఉన్నతాధికారులు ఉన్నారు.



## కుటుంబం కై సమయాన్ని కేటాయించండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




జై భీమ్ న్యూస్ (వరంగల్)

నిరంతరం విధులు నిర్వహించి నేడు పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు ఇకనైనా తమ కుటుంబ సభ్యులతో గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. పదవీ విరమణ పొందిన వారిలో , ఎస్. ఐలు జే. మనోహర్ రాజు, వి. చంద్రమౌళి, ఆర్. ఎస్. ఐ యండి నయీమ్, ఏ. ఆర్. ఎస్. ఐలు స్. కుమారస్వామి, ఎస్. డి సుజావుద్దీన్, జే. ప్రభాకర్ రెడ్డి, వి. సారయ్య వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్,ఏసీపీ నాగయ్య,ఆర్. ఐలు సతీష్,స్పర్జన్ రాజ్, ఆర్.ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమల్లోకి - తెలంగాణ నగదు తనిఖీలు షురూ

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు విస్తృత తనిఖీలు ప్రారంభించారు. మంగళవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులు, జాతీయహైవేలు, జిల్లాస్థాయి రోడ్లపై వాహనాలను పోలీసులు ఆపి సోదాలు చేస్తున్నారు. రవాణా అయ్యే నగదు, విలువైన వస్తువులపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, ఒక వ్యక్తి రూ.50 వేల వరకే నగదు తీసుకువెళ్లే అనుమతి ఉంది. అంతకంటే ఎక్కువ మొత్తాన్ని సరైన పత్రాలు లేకుండా తీసుకువెళ్తే పోలీసులు దానిని స్వాధీనం చేసుకుంటారు. తక్కువ మొత్తాలను రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ఎక్కువ మొత్తంలో ఉన్నప్పుడు ఆదాయపన్ను, జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి అవసరాల కోసం పెద్ద మొత్తంలో నగదు తీసుకువెళ్లేవారు సరైన ఆధార పత్రాలు వెంట తీసుకువెళ్లాలని అధికారులు సూచించారు. తనిఖీ సమయంలో చూపలేకపోయినా తర్వాత పత్రాలు సమర్పిస్తే స్వాధీనం చేసిన డబ్బును తిరిగి ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎన్నికల నియమాలను గౌరవిస్తూ, నగదు రవాణలో నిబంధనలు పాటించాలని అధికారులు స్పష్టం చేశారు.

## పింగిళి కళాశాలలో ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానోత్సవం

జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాల హనుమకొండలో ఆఫీస్ సబార్డినేట్ సరోజన ఉద్యోగ విరమణ సన్మానోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షతన, కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ 40 సం. ఆఫీస్ సబార్డినేట్ గా విశేషమైన సేవలు అందజేసి అందరి మన్ననలు పొందారనీ అన్నారు. సరోజను మిగితా వారు ఆదర్శనంగా తీసుకోవాలి. వైస్ ప్రిన్సిపాల్ డా.సుహాసిని, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.బి.సురేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్, స్టాఫ్ సెక్రటరీ డా.ఎం.అరుణ, స్టాఫ్ క్లబ్ సభ్యులు, అధ్యాపకులు,కళాశాల బోధనేతర సిబ్బంది, ఇతర కళాశాలల విశ్రాంత ప్రిన్సిపాళు ,,విశ్రాంత అధ్యాపకులు సరోజన సేవలను ప్రశంసించారు. సరోజన బంధువులు సరోజనతో తమకు ఉన్న అనుబంధం, జీవితానుభవాలను సభా ముఖంగా పంచుకున్నారు. తదనంత పుష్పగుచ్ఛం,శాలువా, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత సరోజన తన ఉద్యోగ జీవితానుభవాలను, కళాశాలతో గల అనుబంధాన్ని సభాముఖంగా పంచుకున్నారు. కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సభ్యులు డా. టి.శ్రీలత,డా.లకన్ సింగ్,డా.సామ్యూల్ ప్రవీణ్ కుమార్,వివిధ విభాగాల అధిపతులు,బోధన,బోధనేతర సిబ్బంది, సరోజ కుటుంబ సభ్యులు,ఆత్మీయ బంధు మిత్రులు, అదిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# స్టేషన్ ఘనపూర్ రూపురేఖలు మారబోతున్నాయి






**ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు**
**దేవాదుల 3వ దశ 6వ ప్యాకేజీ పనులకు 1001 కోట్లు మంజూరు**
**నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన ప్రభుత్వం**
**ఏడాదిలో అన్ని పనులు పూర్తి చేయిస్తా..**
**పనిలేని వారి మాటలు నేను పట్టించుకోను..**
**నా లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం..**
**స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..**
**జనాభా ప్రాతిపదికన అవకాశాలు రావాలి**
**బిసిల రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దత్తు ఇవ్వాలి**
**అనవసరపు మెలికలు పెట్టి బిసిల అవకాశాలను దెబ్బతీయవద్దు**

జై భీమ్ న్యూస్ జనగాం

నాకున్న ఏకైక లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ఏకైక ఎజెండా ప్రజల సంక్షేమం మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో అవకాశం ఇస్తే ఘనపూర్ ను మున్సిపాలిటీ చేస్తా, నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం జనవరిలోనే మున్సిపాలిటీ చేశానని, మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో ఎక్కువ నిధులు మనకే వచ్చాయని తెలిపారు. మనపై ఉన్న ప్రేమతో ఎక్కువ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయ భవనం, టౌన్ హాల్, ఇంటిగ్రిటెడ్ మార్కెట్, సిసి రోడ్లు, డ్రైన్లు, రోడ్డు వెడల్పు వంటి పనులకు 50కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఈ పనులు అన్నింటిని ఏడాదిలో పూర్తి చేస్తానని వీటితో పాటు 100పడకల అస్పత్రి, డివిజనల్ ఆఫీస్, డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మారుతాయాన్ని పేర్కొన్నారు. దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 పనులను కాంట్రాక్టర్లు చేయలేమని వదిలేసారని దింతో నాలుగు నియోజకవర్గాల పరిధిలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్న ఈ పనులను పూర్తి చేయాలనీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే సవరించిన అంచనాలతో 1001 కోట్ల మంజూరు చేశారని తెలిపారు. దీని ద్వారా జఫర్ గడ్ మండలంలో ఉప్పుగల్ చెరువు, జఫర్ గడ్ పెద్ద చెరువును రిజర్వాయర్ గా చేసుకోబోతున్నామని, ఒక్క జఫర్ గడ్ మండలంలోనే 10వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఏడాది కాలంలో దేవాదుల పెండింగ్ పనులు, గండి రామారం కుడి కాలువ, లిఫ్ట్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి ఎం కావాలి, ప్రజలకు ఎం చేయాలి అనే ఆలోచనతోనే పని చేస్తున్నాని అన్నారు. నియోజకవర్గ రైతులకు సాగు నీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాని వెల్లడించారు. పనిలేని వారి మాటలు నేను పట్టించుకోనని, నా లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం మాత్రమేనని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని, అందురూ ఒకే పార్టీ వారు ఉంటే అభివృద్ధి సుగమం అవుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ పార్టీ, ఏ ప్రభుత్వం తీసుకొని సహసోపేత నిర్ణయం సీ.ఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, గవర్నర్ గారికి పంపించినట్లు తెలిపారు. బిసిలపై ప్రేమ ఓలకబోసే పార్టీలు బిసి రిజర్వేషన్లకు మద్దత్తు తెలపాలని కోరారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాలని, ఎవరైనా కోర్టుకు వెళ్లినా కేసులు ఉపసంహరించుకోవాలని కోరారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు రావాలని,అనవసరపు మెలికలు పెట్టి బిసిల అవకాశలను దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డా. సత్య శారదా





జై భీమ్ న్యూస్ (వరంగల్)

దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, డిసిపి షేక్ సలీమా, ఏసిపి శుభంలతో కలిసి వరంగల్ పట్టణంలోని ఉర్సు కరీమాబాద్ రంగలీల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలీల మైదానంలో అంగరంగ వైభవంగా వేడుకలు జరుగుతున్న దృష్ట్యా అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చిత్తశుద్ధితో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, బల్దియా అధికారులు దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే పన్ను పేరిట దేశాన్ని దోచుకుతిన్నా కేంద్ర ప్రభుత్వం

జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :



ఒకే దేశం ' ఒకే పన్ను " పేరిట మనదేశంలో తొమ్మిది రకాల పన్నుల విధానాన్ని అమలు చేసినటువంటి మోడీ ప్రభుత్వం చివరగా వ్యవసాయ ఉపకరణాలపై కూడా పన్ను వేశారని, దేశ చరిత్రలో రైతుల మీద పన్ను విధించడం తొలిసారి అని, ప్రస్తుతం మహా నవరాత్రి ఉత్సవాలకు బోనాంజగా జీఎస్టీ ని రెండు స్లాబుల్లో ప్రకటిస్తున్నమని ఇటీవల కేంద్రం ప్రకటించిన విషయం విధితమే. వాస్తవంగా ఎనిమిది సంవత్సరాల నుండి జీఎస్టీ పన్ను రూపంలో పేద మధ్యతరగతి పరిశ్రమలను, ప్రజానీకాన్ని తీవ్ర ఇబ్బందికి గురి చేసిందని , సంపన్నుల నుండే పన్నును రాబడుతున్నమని చెప్పి, దాదాపు 60 శాతానికి పైగా పేద మధ్యతరగతి ప్రజల నుండే రాబట్టిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించుకోవాలని , 8 సంవత్సరాల క్రితం జీఎస్టీ ని విధించింది మీరే ,పన్నులు రాబట్టింది మీరే ,కానీ ఇప్పుడు జీఎస్టీని రెండు రకాల స్లాబులను ప్రకటిస్తున్నాము ప్రజలంతా సంతోషంగా ఉంటారని కేంద్ర మంత్రులు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని దామోదర్ అన్నారు. ప్రస్తుతం జీఎస్టీ స్లాబులను 2.0 గా చేసిన నేపథ్యంలో 2024- 25 తెలంగాణ రాష్ట్రం తో పాటు మిగతా రాష్ట్రాలు కూడా ఆర్థికంగా నష్టపోతున్న విషయాన్ని గమనించి కేంద్ర ప్రభుత్వం స్పందించి ఇట్టి రాష్ట్రాలను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రస్తుతం తగ్గిన జిఎస్టి రేట్లకు అనుగుణంగా వినియోగదారులకు లాభం జరగడం లేదని అన్నారు. దీనిపై ప్రభుత్వము ప్రత్యేక కమిటీని వేసి తగ్గిన ధరలను పరిశీలించాలని కోరారు. తగ్గిన ధరలు అమలు అవుతున్నాయా కావట్లేదా అధికారులు పరిశీలించాలి.

## డీలక్స్ బస్సులో ఫ్రీ టికెట్ కోసం మహిళ గలాటా

**కండక్టర్ నిరాకరణతో బస్సుకు అడ్డంగా పడుకుని హల్‌చల్**

**కొత్తగూడెం,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):**

డీలక్స్ బస్సు ఎక్కిన మహిళ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలంటూ హల్ చల్ చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. లక్ష్మీ దేవిపల్లి మండలం శేషగిరినగర్ పంచాయతీకి చెందిన బోయ చిట్టి (36) కొత్త గూడెం బస్టాండ్లో ఖమ్మం వెళ్లే డీలక్స్ బస్సు ఎక్కింది. ఆధార్ కార్డు చూపుతూ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని కండక్టర్ ను అడిగింది. అయితే ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే మహిళలకు ఫ్రీ టికెట్ ఇస్తారని, డీలక్స్ లో ఉచిత ప్రయాణం లేదని కండక్ట ర్ ఆమెకు చెప్పాడు. అయినా వినకుండా తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని ఆమె కండక్టర్ తో వాదనకు దిగింది. దాంతో కండక్టర్ చిట్టిని చుంచుపల్లి మండలం విద్యానగర్ లో బస్సు నుంచి కిందికి దించాడు. దాంతో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినమహిళ బస్సుకు అడ్డుగా పడుకొని హల్ చల్ చేసింది. బస్సు కండక్టర్, తోటి ప్రయాణికులు చెప్పినా వినక పోవడంతో కండక్టర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకొని మహిళకు నచ్చజెప్పి పంపించారు. మహిళా ప్రయాణికురాలు బస్సుకు అడ్డంగా కూర్చోవడంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ప్రత్యేక సాంస్కృతిక పండుగ

జై భీమ్ న్యూస్ (హన్మకొండ)





తెలంగాణ మహిళల గౌరవం, ఆత్మస్థైర్యం, ఆరాధన అంతా బతుకమ్మలో ప్రతిబింబిస్తాయి.. సద్దుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలతో కలిసి ఆడిపాడిన ఎమ్మెల్యే నాగరాజు.. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగాపహాడ్ గ్రామ శివారు లోని చెరువు కట్ట వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలతో కలిసి ఆడిపాడిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు., తొలుత ఎమ్మెల్యే నాగరాజు ని శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజుమాట్లాడుతూ..సద్దుల బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప పండుగ. మహిళల పూజార్థత, భక్తిశ్రద్ధలతో నిండి ఉన్న ఈ వేడుక మన సమాజానికి ఒకతాటి, ఐక్యత, ఆనందాలను అందిస్తుంది. ఈ పండుగ ద్వారా ఆడబిడ్డల పట్ల గౌరవం, ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ సందేశం వెలువడుతుంది. మన ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహిస్తోంది. గ్రామాలు,పట్టణాల్లో ఎక్కడ చూసినా పూలతో ముస్తాబు అవుతున్న ఈ వేదికలు మన ఆధ్యాత్మికతకు, సాంప్రదాయాలకు ప్రతీకలు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం, మహిళా శక్తివికాసం కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. ఈ పండుగల వాతావరణంలో ప్రజల మధ్య సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని కోరుకుంటున్నాను... అందరికీ నా హృదయపూర్వక సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైడ్రాలో వాహన పూజలు

**ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ దుస్తులు పంపిణీ**



జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)

హైడ్రా కార్యాలయంలో దసరా ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. హైడ్రా వాహనాల పార్కింగ్ యార్డులో ఉన్న దుర్గ గుడి వద్ద హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ప్రత్యేక పూజలు చేసారు. అధికారులు అశోక్ కుమార్ ,వర్ల పాపయ్య ,సుదర్శన్ తో పాటు పలువురు అధికారులు కమిషనర్ వెంట ఉండి పూజల్లో పాల్గొన్నారు. యార్డులో జేసీబీలతో పాటు వాహనాలు, నీటిని తోడే ఇంజన్లు, హైడ్రా డి.ఆర్.ఎఫ్ సిబ్బంది వాడే పనిముట్లకు హైడ్రా కమిషనర్ ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం హైడ్రాలో పని చేస్తున్న డి.ఆర్.ఎఫ్ సిబ్బందితో పాటు, డ్రైవర్లకు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు దుస్తులు, స్వీట్ బాక్సులు కమిషనర్ అందజేశారు. మహిళా ఉద్యోగులకు చీరలు పంపిణీ చేశారు. దీంతో హైడ్రా వాహనాల పార్కింగ్ యార్డులో సందడి నెలకొంది. ఈ వర్షాకాలంలో హైడ్రా సిబ్బంది అందించిన సేవలను కమిషనర్ ఏ.వీ రంగనాథ్ కొనియాడారు. ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందించడమే లక్ష్యంగా పని చేయాలని కమిషనర్ సూచించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

## కోటి రూపాయల గంజాయి పట్టివేత.. భద్రాద్రి పోలీసుల మెరుపు దాడి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర సమీపంలో పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఎస్సై మేడ ప్రసాద్ తన సిబ్బందితో సోమవారం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. చింతూరు నుండి హర్యానాకు వెళ్తున్న హెచ్ఆర్ 33 బి 6330 నంబరు కారు తనిఖీ చేయగా దాదాపు 204.930 కిలోల గంజాయి బయటపడింది. దీని విలువ రూ.1,02,46,500/- గా అంచనా వేశారు. ఈ కేసులో హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్‌ను అరెస్టు చేశారు. కారు యజమాని ప్రిన్స్ కుమార్, ప్రధాన్ కారా, లఖన్ హంతాల్‌లు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఎస్సై మేడ ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ ఆపరేషన్‌ను పాల్వంచ సీఐ సతీష్ మీడియా సమావేశంలో వివరించారు. భద్రాద్రి పోలీసుల ధైర్యసాహసాలను రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి.

## పెట్టుబడుల లక్ష్యంగా ఫ్రాన్స్‌కు గొట్టిపాటి

**ట్రూ అప్ ఛార్జీలతో విద్యుత్ ఛార్జీల బాదుడు**
**గత జగన్ ప్రభుత్వంపై గొట్టిపాటి విమర్శలు**

**అమరావతి,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్) :**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం మంగళవారం నుంచి ఫ్రాన్స్‌లో పర్యటించనుంది. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఈ బృందం ఆహ్వానించనుంది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో తొలిసారి విద్యుత్ చార్జీలు ట్రూ డౌన్ చేసిన ఘనత చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. విద్యుత్ సంస్కరణలకు నాంది పలికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే అని తెలిపారు. ప్రతీ ఏటా 5 శాతం మేర పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఉత్పత్తిపైనా దృష్టి సారిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.అనైతిక విధానాలతో వ్యవస్థను అస్తవ్యస్తం చేసి ప్రజలపై జగన్ 18వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. జగన్ పాపాలను ఈనాటికీ భరిస్తూనే చార్జీలు తగ్గించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. జగన్ పీపీఏ రద్దు చేయటం వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్‌ను వాడుకోలేకపోయామని... అంతర్జాతీయ సమాజంలో తలదించుకోవటంతో రూ.9వేల కోట్లు పెనాల్టీ కట్టాల్సి వచ్చిందనని వెల్లడించారు. జగన్ దెబ్బకు పారిపోయిన పెట్టుబడిదారుల్లో తిరిగి నమ్మకం పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో మరింతగా విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లతో ప్రజలపై భారం మోపిందని వ్యాఖ్యానించారు. 17 శాతం ఉన్న షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం 6.8 శాతానికి తెచ్చిందన్నారు. స్వాపింగ్ విధానం ద్వారా పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో విద్యుత్ ఇచ్చి పుచ్చుకునే దిశగా పని చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఏఐ, ఐటీ పరిజ్ఞానం ద్వారా వాతావరణ పరిస్థితులు అధ్యయనం చేస్తూ విద్యుత్ డిమాండ్ అంచనా వేయగలుగుతున్నామని మంత్రి తెలిపారు. బ్యాటరీ స్టోరేజీ విధానంతో పాటు, స్వాపింగ్ విధానం, పీఎస్పీ, రెన్యూవల్ ఎనర్జీ, వంటి వినూత్న విధానాలతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ తక్కువ ఖర్చుకే ఇస్తామన్నారు. విద్యుత్ రంగంపై చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో ప్రజలకు ఆదాయం సమకూరుస్తున్నారని అన్నారు. ?

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

**దసరా అయినా రూల్స్ తప్పవన్న జిహెచ్ఎంసి కమిషనర్**

**హైదరాబాద,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్) :**

మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# జిల్లాలో అమల్లోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి

**నవంబర్ 11 వరకు అమలులో ఎన్నికల కోడ్**
**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్)పై అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ సోమవారం విడుదలైన నేపథ్యంలో జిల్లాలోనూ ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) అమల్లోకి వచ్చిందని, నవంబర్ 11వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ఇచ్చిందని, షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం నుండి నవంబర్ 11 వరకూ ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు మొదటి దశలో ఆరు మండలాలు, 67 ఎంపీటీసీ స్థానాలకు, రెండో దశలో ఆరు మండలాలు, 62 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీలకు రాష్ట్రంలో మూడు దశల్లో ఎన్నికల నిర్వహిస్తుండగా హనుమకొండ జిల్లాలో రెండు, మూడో దశల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో 210 గ్రామపంచాయతీలు ఉండగా, వీటిలో 1986 వార్డు లు ఉన్నాయన్నారు. మొదటి దశలో 108 గ్రామపంచాయతీలకు, 1074 వార్డులకు, రెండో దశలో 102 గ్రామపంచాయతీలు, 912 వార్డులకు ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3 లక్షల 70 వేల 871 మంది ఓటర్లు ఉండగా స్థానిక సంస్థల్లో ఓటు వేయనున్నారు. మొత్తం ఓటర్లలో పురుషులు 1,80, 000 మంది ఓటర్లు, మహిళలు 1,90,000 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో 210 గ్రామ పంచాయతీలు ఉన్నాయన్నారు. ప్రతి 650 మంది ఓటర్ల గాను ఒక పోలింగ్ కేంద్రాన్ని కేటాయించినట్లు తెలిపారు. హనుమకొండ జిల్లాలో 1980 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల వారీగా ఇదివరకే ఓటర్ల జాబితా ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు. మొదటి దశ శిక్షణ కార్యక్రమం ఇప్పటి వరకే పూర్తయ్యిందని, మిగిలిన అధికారులు, సిబ్బందికి రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు విధులకు తగినంత సిబ్బంది ఉన్నారని అన్నారు. గుజరాత్ నుండి పోలింగ్ బాక్స్ లను గత నెలరోజుల క్రితమే జిల్లాకు కేటాయించారని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎస్ ఎస్ టి బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన అంశాలను స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు నోడల్ అధికారి, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారామ్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, కొలను సంతోష్ రెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, కుసుమ శ్యాంసుందర్, ప్రవీణ్ కుమార్, నాగబెల్లి రజినీకాంత్, మంజుల మణి, ఎండి నేహాల్, కొట్టె ఏసోబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

**శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి**
**ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి**

**హైదరాబాద్,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):**

ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ఫైనల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ఫైనల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ఫైనల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. ఫైనల్‌లో అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

**ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన**
**హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు**

**హైదరాబాద్,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):**

సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్సులు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్సుల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

## కరూర్ ఘటనపై తప్పుడు వార్తల ప్రసారం

**తమిళ యూ ట్యూబర్ అరెస్ట్**

**చెన్నై,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్) :**

తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ జిల్లాలో టీవీకే చీఫ్ విజయ్ ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఓ యూట్యూబర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తొక్కిసలాట ఘటనపై తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారంటూ ఫిర్యాదులు రావడంతో తమిళనాడు యూట్యూబర్ ఫెలిక్స్ జెరాల్డ్ ను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. అతడు రెడ్‌పిక్స్ పేరుతో యూట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై తన ఛానల్‌లో తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఆయన్ని అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తాజాగా తెలిపారు. ఈ ఘటనపై తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్న మరో 25 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## కృష్ణా రిటైనింగ్ వాల్ పక్కన ఊట

**నీరు చేరి మునిగిపోతున్న ఇళ్లు**
**శాశ్వత పరిష్కాం చూపాలన్న సిపిఎం**

**విజయవాడ,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):**

కృష్ణా నది తీవ్ర వరద ప్రవాహంతో రిటైనింగ్ వాల్ పక్కన ఉన్న ఊట వల్ల వరద నీరు చేరి ఇండ్లు మునిగిపోతున్నాయని, ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. మంగళవారం కృష్ణా పరీవాహక ప్రాంతాలైన రామలింగేశ్వర నగర్, తారక రామానగర్, కృష్ణలంక, రణధీవే నగర్ లలో సిపిఎం నేతలు పర్యటించారు. వరదనీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబూరావు మీడియాతో మాట్లాడుతూ .. సుదీర్ఘ ప్రజా పోరాటాల కృషితో సాధించుకున్న రిటైనింగ్ వాల్ వరద ప్రవాహం నుండి అనేక వేల ఇండ్లను కాపాడుతున్నదని హర్షాన్ని వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, ఇళ్ళు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కృష్ణా కరకట్ట ప్రజలు వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకు కృష్ణా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసి ఇక్కడి ప్రజలు, సిపిఎం సుదీర్ఘకాలం పోరాడి రిటైనింగ్ వాల్‌ను సాధించుకున్నారని గుర్తు చేశారు. రిటైనింగ్ వాల్ వలన కృష్ణా నదికి రెండు మూడు పర్యాయాలు వరద వచ్చినా ఇళ్ళు మునగకుండా అడ్డుకోగలిగిందన్నారు. కానీ రిటైనింగ్ వాల్ పక్కన కృష్ణా నది ఊట రూపంలో ఇళ్ళను ముంచుతూ నీరు చేరుతుందని తెలిపారు. దాదాపు ఒక వరస ఇండ్లు ఈ వరద నీటితో మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, వరద నీట ఇండ్లు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని బాబూరావు డిమాండ్ చేశారు.

## కోనసీమ జిల్లాలో విషాద ఘటన

**మందుగుండు సామగ్రి పేలి దంపతుల మృతి**

**కోనసీమ,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్) :**

అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మందుగుండు సామగ్రి పేలి దంపతులు ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళ్తే.. విలస గ్రామానికి చెందిన భార్యభర్తలు కంచర్ల శ్రీనివాస్ (55), ఆయన భార్య సీతామహాలక్ష్మి (50).. గత ఏడాది నిల్వ ఉంచిన మందుగుండు సామగ్రిని బయటకు తీసి దీపావళికి విక్రయించేందుకు టపాసులు తయారు చేస్తున్నారు. ఇంటి వెనుకభాగంలో దంపతులిద్దరూ టపాసులు తయారు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. పేలుడు దాటికి ఇంటి గోడులు కూలిపోయి దంపతులపై పడ్డాయి. ఈ ప్రమాదంలో భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పి.గన్నవరం సీఐ భీమరాజు ఆధ్వర్యంలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. శిథిలాల కింద మృతదేహాలను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. పేలుడు సంభవించిన ఇంటిని కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పరిశీలించి, మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు






**సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు**
**డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం**

**తిరుమల,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):**

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్‌సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 7గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు అశ్వవాహన సేవ అశ్వవాహన సేవతో స్వామి వారికి వాహన సేవలు ముగియనున్నాయి. గురువారం పుష్కరిణిలో చక్రత్తాళ్వారుకు స్నపన తిరుమంజనం, రాత్రికి ధ్వజావహరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపన తిరుమంజనంతో సేదతీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు.

## చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

**తాజాగా మరో రూ.1420 పెరుగుదల**
**లక్షా 61వేలకు చేరిన కిలో వెండి**

**హైదరాబాద్,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):**

2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

**కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం**
**కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు**

**వాషింగ్టన్,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్) :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సినిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

## రాష్ట్రాన్ని అప్పల కుప్పగా చేసింది మరిచారా

**మీరు చేసిన అప్పలకు వడ్డీలు కడుతున్నాం**
**బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్**

**హైదరాబాద్,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్) :**

బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హమీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

## కరూర్ ఘటన కలచివేసింది

**నాపై కోపం ఉంటే చర్య తీసుకోండి**
**టివికె నేత విజయ్ వీడియో సందేశం**

**చెన్నై,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):**

కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా. స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం అని అన్నారు.

## ఢిల్లీలో బిజీబిజీగా సిఎం చంద్రబాబు

**హోంమంత్రి అమిత్ షాతో భేటీ**
**పలు ప్రాజెక్టులపై ఇరు నేతల చర్చలు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):**

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సీఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు. అంతకుముందు జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రొడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పీ-4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

## సామాజిక న్యాయం పేరుతో జగన్ మోసం

**మంత్రి పార్థసారథి ఘాటు విమర్శలు**

**అమరావతి,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్) :**

నేతి బీరకాయలో నేతి ఎలా అయితే ఉండదో.. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదని విమర్శించారు. బీసీ నాయకుడు చంద్రయ్యను వైసీపీ పాలనలో హత్య చేస్తే, ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుంటే వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. దీన్ని బట్టి వైసీపీకి బీసీల పట్ల ప్రేమ ఎంత అనేది అర్థం అవుతోందన్నారు. జగన్ పాలనలో అన్ని ముఖ్యమైన పదవుల్లో గానీ, అఖరికి పార్టీ పదవుల్లో కూడా అగ్రవర్ణలతో, వారి సంబంధించిన సామాజికవర్గంతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. వైసీపీ రౌడీల చేతుల్లో, వైసీపీ అరాచక శక్తుల చేతుల్లో చంద్రయ్య బలయ్యాడని.. అన్యాయంగా బలైన చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దీనికి వైసీపీలో బీసీలు అని చెప్పుకుంటున్న నాయకులు అందరూ కూడా సమాధానం చెప్పాల్సిందే అని మంత్రి డిమాండ్ చేశారు.

## ఎవరిని మోసం చేయడానికీ ఎన్నికలు

**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల**

**హనమకొండ,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):**

ఎవరిని మోసం చేయడం కోసం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కోర్టులో చెల్లదని తెలిసికూడా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించి.. గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లోని ఆయన నివాసంలో భాజపా శ్రేణులతో ఈటల సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బిహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీం కోర్టు కొట్టివేసిందన్నారు. ఎవరూ కోర్టుకు వెళ్లొద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారు. కోర్టుకు వెళ్తే అభ్యంతరం ఏంటని నేను ప్రశ్నిస్తున్నా. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చుపెట్టొద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోంది. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా.. రిజర్వేషన్ ప్రకటించారు. మా పార్టీ తరఫున శాసనసభలో, కౌన్సిల్‌లో పూర్తి మద్దతిచ్చాం. అనుభవం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. మా మీద అనవసరంగా బురద చల్లొద్దని ఈటల అన్నారు.

## రెడ్ బుక్‌తో తట్టుకోలేకే డిజిటల్ బుక్

**వైసిపిపై మంత్రి మండిపల్లి తీవ్ర విమర్శలు**

**అమరావతి,సెప్టెంబర్30(జై భీమ్ న్యూస్):**

వైసీపీ డిజిటల్ బుక్‌పై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, సానుభూతిపరులపై దాడులు చేసి కష్టపెట్టారో వారి కోసం తమ వద్ద రెడ్ బుక్ ఉందని నాడు పాదయాత్రలో మా యువ నాయకుడు నారా లోకేష్ చెప్పారు.. రెడ్ బుక్‌లో ఎవరికైతే చోటు దక్కుతుందో వారందరికీ శిక్ష వేస్తామన్నారు..? కానీ, తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ఎవరిపైన కక్ష సాధింపు చర్యలు తీసుకోలేదన్నారు. రెవెన్యూ, లిక్కర్ స్కామ్‌లలో పట్టుబడిన వారు మాత్రమే జైలు పాలయ్యారు అని స్పష్టం చేశారు.. నాడు పేదల భూములు, ప్రభుత్వ భూములు లాక్కున్నారో వాళ్లందరూ కూడా ఒక్కొక్కరిగా చట్ట పరిధిలోకి తీసుకొచ్చి ప్రభుత్వం వారికి శిక్ష వేస్తుంది? దీన్ని జీర్ణించుకోలేకే నాడు వైసీపీ వారు చేసిన తప్పులను పూడ్చుకునేందుకే నేడు కొత్తగా వైసీపీ వాళ్లు డిజిటల్ బుక్ ను తీసుకొస్తున్నారు అని ఎద్దేవా చేశారు.. అయితే, వైసీపీ నేతలకు మేం ఛాలెంజ్ చేస్తున్నాం.. గడిచిన 16 నెలల్లో ఎక్కడైనా తెలుగుదేశం పార్టీ, మిత్రపక్ష పార్టీలు చట్టపరంగా కాకుండా చట్టాన్ని వ్యతిరేకించి వైసీపీ వాళ్లపై కక్షపూరితంగా చర్య తీసుకొని ఉంటే మా దృష్టికి తీసుకురండి అని సవాల్ చేశారు రాంప్రసాద్ రెడ్డి.. మా సవాల్‌ను స్వీకరిస్తే.. మేం చర్చకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.. 11 స్థానాలు దక్కించుకున్న వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాలేదు? ప్రజల పక్షాన పోరాడేందుకు ఒక్కరోజు కూడా అసెంబ్లీ గేటు తొక్కలేదు.. అలాంటివారు తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం పై బురద చల్లడం చాలా దారుణం అన్నారు.. రాజ్యాంగానికి లోబడే తమ ప్రభుత్వం పని చేస్తుంది? చట్టపరంగా ఎవరైతే తప్పు చేశారో వారందరూ శిక్షకు అర్హులే అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem






# బెట్టింగ్ యాప్‌ల కేసు

## ఇడి విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు

సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.

# ది రాజాసాబ్‌పై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

# నన్ను బలిపశువును చేశారు

## దుర్గమ్మ సన్నిధిలో నటి హేమ వలపోత

చేయని తప్పుకి నన్ను బలి చేశారంటూ కన్నీరు పెట్టుకున్నారు టాలీవుడ్ సీనియర్ నటి హేమ.. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న ఆమె.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. దుర్గమ్మ ఆలయంలో కన్నీరు పెట్టుకున్నారు..ఈ రోజు దుర్గమ్మ దర్శనానికి వచ్చాను, ప్రతీ ఏడాది వస్తానని తెలిపిన ఆమె.. అయితే, ఈ సంవత్సరం ఓ ప్రత్యేకత ఉంది.. గత ఏడాది మీరందరూ నాపై వేసిన నీలపనిందలు దుర్గమ్మ తుడిచిపెట్టిందన్నారు.. ఇక, నేను చేయని తప్పుకి మీరందరూ నన్ను బలి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. అయితే, నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చి ఈరోజు నన్ను గుడికి వచ్చేటట్టు ఆ దుర్గమ్మ చేసిందన్నారు.. కానీ, దాని నుండి బయటపడడం నావల్ల కాలేదు. ప్రతిక్షణం దుర్గమ్మ తల్లి నేనున్నాను నువ్వు ముందుకెళ్లు అని నన్ను బతికిచ్చిందన్నారు.. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులు అండదండలు నేను మర్చిపోలేను.. దయచేసి మీరు ఏదైనా వార్త వేసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని వేయండి అంటూ మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.. ఈరోజు నేను గుడిలో ఉండి చెప్తున్నాను.. నేను ఈ తప్పు చేయలేదు అని మరోసారి స్పష్టం చేశారు సినీ నటి హేమ.. కాగా, కొన్ని నెలల క్రితం రేవ్ పార్టీలో నటి హేమ కూడా పట్టుబడినట్లు బెంగళూరు పోలీసులు ప్రకటించడం అప్పట్లో టాలీవుడ్ లో తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు, హేమ డ్రగ్స్ సేవించిందని, టెస్ట్ రిపోర్ట్ లో కూడా పాజిటివ్ గా వచ్చిందంటూ పేర్కొన్న పోలీసులు.. ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత విచారణకు పిలిచి హేమను అరెస్ట్ చేశారు బెంగళూరు పోలీసులు.. ఆ తర్వాత హేమపై నమోదైన కేసులో కోర్టు స్టే విధించడంతో ఆమెకు ఊరట దక్కినట్టు అయిన విషయం విదితమే..



# హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఓజి

## సినిమా చూసాక చిరు రివ్యూ



పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాను మెగా కుటుంబమంతా కలిసి వీక్షించింది. సినిమా చూసిన అనంతరం అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ సినిమాపై పూర్తి రివ్యూ ఇచ్చారు. తన అభిమానులకు కావాల్సిన వినోదాల విందును పవన్ ఈ సినిమాతో ఇచ్చారని తెలిపారు. కుటుంబంతో పాటు, 'ఓజీ' మూవీ యూనిట్‌తో కలిసి థియేటర్‌లో దిగిన ఫొటోలను చిరంజీవి పంచుకున్నారు. నా కుటుంబంతో కలిసి ఓజీ చూశాను. చిత్రంలోని ప్రతి అంశాన్ని పూర్తిగా ఆస్వాదించాను. హాలీవుడ్ ప్రమాణాలకు తగినట్లు ఈ సినిమాను అద్భుతంగా నిర్మించారు. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రమిది. భావోద్వేగాలకు లోటులేకుండా రూపొందించారు. ప్రారంభ సన్నివేశం నుంచి ÷–లకైమాక్స్ వరకూ ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు సుజీత్ అసాధారణరీతిలో రూపొందించాడు. పవన్ కల్యాణ్‌ను తెరపై ఇలా చూడడం చాలా గర్వంగా అనిపించింది. తన ప్రత్యేక ఆకర్షణతో సినిమాను నిలబెట్టాడు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న అభిమానులకు 'ఓజీ'తో సరైన విందు ఇచ్చాడు. తమన్ ఈ చిత్రానికి ఆత్మతో సమానం. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్రబృందానికి నా అభినందనలని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన నాడు కూడా చిరంజీవి పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్‌ను అందరూ 'ఓజాస్ గంభీర'గా సెలబ్రేట్ చేసుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమన్ సంగీతం అద్భుతంగా ఉందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహాకాళిలో శుక్రాచార్యగా అక్షయ్ కుమార్

దర్శకుడు ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్ట్‌లు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. దేవతల నీడలో కాంతివంతమైన తిరుగుబాటు జ్వాలగా ఎదిగిన శుక్రాచార్యుడు.. అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు. ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM